మనం
గోదావరి జిల్లాలు
ఆదివారం | 25 | ఫిబ్రవరి | 2018 | పేజీలు : 8

# సింపోజియం టెక్ ఫెస్ట్ 2కె18 ప్రారంభం





కాకినాడ, మనం న్యూస్ బ్యూరో: జెఎన్‌టియుకె ప్రాంగణంలో ఫిబ్రవరి 24, 25తేదీలలో ఈఈఈ, సివిల్ ఇంజనీరింగ్ మరియు' ఈసిఈ విభాగాల వారు జాతీయస్థాయి సింపోజియం టెక్‌ఫెస్ట్2కె18ను నిర్వహించుచున్నారు. ఈఈఈ ఫెస్ట్‌ను ఎన్‌కర్సో18, సివిల్ ఇంజనీరింగ్ ఫెస్ట్‌ను సౌధ18, ఈసిఈ ఫెస్ట్‌ను ఇ స్పార్క్స్18గా వ్యవహరించుచున్నారు. ప్రారంభోత్సవ కార్యక్రమం ఫిబ్రవరి 24న శనివారం ఉదయం 10.30 గంటలకు సెనేట్ హాలు నందు నిర్వహించారు. ఈ సందర్భంగా రెక్టార్ ప్రొ.కె.పూర్ణానందం మాట్లాడుతూ 72ఏళ్ల ఘన చరిత్ర కలిగిన జెఎన్‌టియు కళాశాల ఇతర కళాశాలలకు ఎల్లప్పుడూ మార్గదర్శకంగా ఉంటుందన్నారు. నాణ్యతకు, విలువలకు, విధి విధానాలను అవలంభించడంలో తనకు తానే సాటని కీర్తించారు. విద్యార్థులు ఫెస్ట్‌లలో ఎక్కువగా పాల్గొని జ్ఞానసముపార్జన, నూతన సాంకేతిక పోకడల గురించి తెలుసుకుని సమాజానికి ఉపయోగపడే ఆవిష్కరణల వైపు దృష్టి సారించాలన్నారు. రిజిస్ట్రార్ ప్రొ.వివి.సుబ్బారావు మాట్లాడుతూ సహజవనరులను ఉపయోగించుకుని దేశానికి ఉపయోగపడే పరిశోధనల వైపు దృష్టి సారించాలన్నారు. ఫెస్ట్‌లో పాల్గొనుటకు ముందుకు వచ్చిన వారందరూ విజేతలేనని, గెలుపు ఓటముల గురించి ఆలోచించక పాల్గొని నిపుణుల నుంచి సలహాలు, సూచనలు అందుకోవడంపై ఆసక్తి చూపాలని కోరారు. ఏ విషయమైనా మనస్సు పెట్టి ఆనందంతో నేర్చుకోవాలని కోరారు. ప్రిన్సిపాల్ ప్రొ.జివిఆర్. ప్రసాదరాజు మాట్లాడుతూ టెక్ ఫెస్ట్‌లలో నేర్చుకున్న లేదా గ్రహించిన ఆధునిక సాంకేతికతను తమ తోటి స్నేహితులకు కూడా అందించాలన్నారు. సానుకూల దృక్పథంతో విద్యార్థులు ముందుకు సాగి తమ కలలను సాకారం చేసుకోవాలని కోరారు. తొలిత ఈ కార్యక్రమాన్ని డా.కె.రమాదేవిలు వేదికనలంకరించి జ్యోతిప్రజ్వలన చేశారు. ఈ కార్యక్రమంలో డా.టి.మురళీ మోహన్, సివిల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డా.ఎం.స్వరూపరాణి, ఈసిఈ విభాగాధిపతి ప్రొ.కె.పద్మప్రియ మరియు ఫ్యాకల్టీ కోఆర్డినేటర్లు డా.వివిఎస్.మూర్తి, ఎస్.షమీం భాను, డైరెక్టర్‌లు, ప్రోగ్రాం డైరెక్టర్‌లు, విభాగాధిపతులు, అధ్యాపకులు, స్టూడెంట్ కోఆర్డినేటర్లు, యుసిఇకె, అనుబంధ కళాశాలల విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



DECCAN Chronicle
25 FEBRUARY 2018

## 2,500 STUDENTS TAKE PART IN JNTUK TECH FEST

Kakinada: As many as 2,500 students took part in the two-day National Symposium (Tech Fest-2018) in three departments like Electrical and Electronics Engineering (EEE-ENCURSO-2K18), Civil Engineering (SOUDHA-2k18) and Electronics and Communication Engineering (ECE) of Jawaharlal Nehru Technological University Kakinada (JNTUK) here on Saturday.